بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 01.02.2019 (Telugu)**

## ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బద్రి అనుచరుల విశ్వాసభరిత, ఆసక్తికర ప్రస్తావన

*హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 08.02.2019 తేదీన - మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించిరి. నేడు నేను ప్రస్తావించనున్న అనుచరులలో మొదటి పేరు హజ్రత్ అబూ ములైల్ బిన్ అల్అజార్ గారిది. వీరు అన్సార్‌లోని ఔస్ తెగకు చెందిన వారు. బదర్ యుద్ధము, ఉహద్ యుద్ధములో పాల్గొను అవకాశము వీరికి లభించినది.

మరొక ప్రస్తావన అనుచరులైన హజ్రత్ అనస్ బిన్ మఆజ్ అన్సార్ గారిది. అన్సార్ తెగ ఖజ్రజ్ వర్గములోని బనూ నజ్జార్ శాఖకు చెందినవారు. వీరు బదర్, ఉహద్, ఖందక్‌తో పాటు ఇతర యుద్ధములన్నిటిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. బీరె మవూనలో వీరు అమరులైరి.

మరొక ప్రస్తావన హజ్రత్ అబూ షేఖ్ ఉబై బిన్ సాబిత్ రజియల్లాహు తఆలా అన్హు గారిది. వీరు ఖజ్రజ్ తెగలోని బనూ అదీ శాఖకు చెందినవారు. వీరు బీరె మవూన సంఘటన రోజున మృతి చెందిరి.

మరొక ప్రస్తావన హజ్రత్ అబూబుర్ద బిన్ నయ్యార్ గారిది. వీరు ఉర్ఫ్ అబూబుర్దతో ఖ్యాతి చెందిరి. వీరి పేరు హానీ. హజ్రత్ అబూబుర్ద హజ్రత్ బరా బిన్ ఆజిబ్ గారికి మామయ్య అవుతారు. మక్కా విజయము రోజున బనూ హార్స పతాకము హజ్రత్ అబూబుర్ద చేతిలో యుండెను. హజ్రత్ అబూ ఆబస్, హజ్రత్ అబూబుర్ద ఇస్లాం స్వీకరించినప్పుడు ఇద్దరు కలిసి బనూ హార్స విగ్రహములను ధ్వంసము చేసిరి. హజ్రత్ అబూ ఇమామ ఇట్లు ఉల్లేఖించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బదర్ యుద్ధము కొరకు బదర్ వైపు బయలు దేరుటకు సంకల్పించినప్పుడు హజ్రత్ అబూఇమామ కూడ వారితో కలిసి బయలు దేరుటకు సిద్ధమైరి. అప్పుడు వారి మామయ్య అబూబుర్ద బిన్ నయ్యార్ ఇట్లనిరి. నీవు నీ తల్లి సేవ కొరకు ఇంటి వద్దనే యుండుము. వారి తల్లి అనారోగ్యముతో యుండిరి. హజ్రత్ అబూఇమామ ఇట్లనిరి. నా తల్లి మీ సోదరి అయినందున మీరు వుండండి. ఈ విషయము హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు తెలియగా వారు హజ్రత్ అబూఇమామను అనగా కుమారున్ని ఇంటి వద్దే వుండవలెనని అనిరి. కనుక హజ్రత్ అబూబుర్ద సైన్యముతో కలిసి బయలు దేరిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధము నుండి తిరిగి వచ్చినప్పుడు హజ్రత్ అబూఇమామ తల్లి మృతి చెందియుండిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి అంత్యక్రియ ప్రార్థన చదివించిరి.

ఉహద్ యుద్ధము రోజున ముస్లిముల వద్ద రెండు అశ్వములు మాత్రమే యుండెను. ఒకటి రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద యుండెను. దాని పేరు అస్సఖ్ఫ్. రెండవ అశ్వము హజ్రత్ అబూబుర్ద వద్ద యుండెను. దాని పేరు మలాఫి. హజ్రత్ అబూబుర్ద హజ్రత్ అలీ వెంట అన్ని యుద్ధములలో పాల్గొనిరి. హజ్రత్ ముఆవియా ఆరంభ కాలములో వీరు మృతి చెందిరి.

హజ్రత్ బరా బిన్ ఆజిబ్ ఇట్లు ఉల్లేఖించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈదుల్ అజ్హియ రోజున నమాజ్ తర్వాత మమ్ములనుద్దేశించి ఇట్లనిరి. మా పద్ధతిలో నమాజ్ చదివిన వారు, మా పద్ధతిలో బలిదానము చేసినవారు సరియైన పద్ధతిలో బలిదానము చేసినారు. నమాజ్ కంటే ముందు బలిదానము చేసిన వారు మేక మాంసము కొరకు మాత్రమే వధించినారు. అది బలిదానము అనబడదు. బదులుగా హజ్రత్ అబూబుర్ద బిన్

నయ్యార్ నిలబడి, ఇట్లనిరి. ఓ రసూలల్లాహ్! నమాజ్‌కు బయలు దేరక ముందే నేను బలిదానము చేసినాను. నేడు సంతోషకరమైన రోజని త్వరగా నేను స్వయంగా భుజించినాను, నా కుటుంబ సభ్యులకు తినిపించినాను, పొరుగు వారికి కూడ తినిపించినాను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఈ మేక మాంసము తినుటకు మాత్రమే ఉపయోగపడెను. నీ తరపున ఇది బలిదానము కాలేదు. బదులుగా హజ్రత్ అబూబుర్ద ఇట్లనిరి. నా దగ్గర సంవత్సరం నిండిన రెండు మేక పిల్లలున్నాయి. అవి రెండు మేకల కంటే మంచిగా యున్నవి. అనగా ఒక సంవత్సరం పిల్లలైనను మంచిగా మేత మేసి బలంగా యున్నవి. రెండు మేకల కంటే దొడ్డుగా, తాజాగా యున్నవి. వీటిని నేను బలిదానము చేసినచో సరిపోవునా? ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. సరే. చెయ్యి. కాని నీ తర్వాత మరొకరికి ఈ అనుమతి లేదు. అనగా ఈ అనుమతి నీకు మాత్రమే ప్రత్యేకం.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. మరొక ప్రస్తావన హజ్రత్ అసద్ బిన్ యజీద్ గారిది. హజ్రత్ అసద్ బిన్ యజీద్ అన్సార్ తెగలోని బనూ జరీఖ్ శాఖకు చెందినవారు. వీరు బదర్, ఉహద్ యుద్ధములో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి.

మరొక ప్రస్తావన హజ్రత్ తమీమ్ బిన్ యార్ అన్సారి గారిది. వీరు బదర్, ఉహద్ యుద్ధములో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి.

మరో ప్రస్తావన హజ్రత్ ఔస్ బిన్ సాబిత్ బిన్ మున్జిర్ అన్సారి గారిది. వీరు ప్రఖ్యాత అనుచరులు హజ్రత్ షద్దాద్ బిన్ ఔస్ గారి తండ్రి. వీరు అఖ్బ సానియాలో పాల్గొనిరి. వీరు బదర్, ఉహద్ యుద్ధములో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. పేరుగాంచిన కవి హజ్రత్ హస్సాన్ బిన్ సాబిత్, హజ్రత్ ఉబై బిన్ సాబిత్ వీరి సోదరులు. వీరు ఉహద్ యుద్ధములో అమరులైరి.

మరో ప్రస్తావన హజ్రత్ సాబిత్ బిన్ ఖన్సా గారిది. వీరు అబూ ఘనమ్ బిన్ అది బిన్ నజ్జార్ తెగకు చెందినవారు. బదర్ యుద్ధములో పాల్గొను అవకాశము వీరికి లభించినది. వీరి గురించి ఈ విషయము మాత్రమే తెలిసినది.

మరో ప్రస్తావన హజ్రత్ ఔస్ బిన్ అస్సామిత్ అన్సారి గారిది. వీరు హజ్రత్ ఇబాద బిన్ సామిత్ గారి సోదరులు. హజ్రత్ ఔస్ బదర్, ఉహద్‌తో పాటు ఇతర యుద్ధములన్నిటిలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. హజ్రత్ ఔస్ బిన్ అస్సామిత్ కవి కూడ. హజ్రత్ ఔస్ బిన్ అస్సామిత్, షద్దాద్ బిన్ ఔస్ అన్సారి బైతుల్ ముఖద్దస్‌లో నివాసమేర్పరచుకొనిరి. వీరు ఫలస్తీన్‌లోని రమ్ల ప్రాంతములో 34 హిజ్రి సం॥లో మృతి చెందిరి. అప్పుడు వారి వయసు 72 సం॥లు.

మరో ప్రస్తావన గల అనుచరుల పేరు హజ్రత్ అర్ఖమ్ బిన్ అర్ఖమ్. వీరు బనూ మఖ్జూమ్ తెగకు చెందినవారు. ఆరంభములోనే ఇస్లాం స్వీకరించిన అనుచరులలో వీరొకరు. కొందరి అభిప్రాయము మేరకు వీరు ఇస్లాం స్వీకరించినప్పుడు వీరి కంటే ముందు కేవలం 11 మంది మాత్రమే ఇస్లాంలో చేరిరి. మరికొందరి దృష్టిలో ఇస్లాం స్వీకరించిన వారిలో వీరు ఏడవ వ్యక్తి. హజ్రత్ ఉర్వ బిన్ జుబైర్ ఇట్లు ఉల్లేఖించిరి. హజ్రత్ అర్ఖమ్, హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ అల్‌జర్రాహ్, హజ్రత్ ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ అందరు కలిసి ఏకకాలంలో ఇస్లాం స్వీకరించి. హజ్రత్ అర్ఖమ్ గారి ఒక గృహము మక్కా శివారులో సఫా పర్వతము వద్ద నుండెను. ఇస్లాం చరిత్రలో ఇది దారె అర్ఖమ్ పేరున ప్రఖ్యాతి గాంచినది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం, ముస్లిములు కలిసి ఈ గృహములో ప్రార్థన చేసేవారు. ఇక్కడే హజ్రత్ ఉమర్ ఇస్లాం స్వీకరించిరి.

దారె అర్ఖమ్ ప్రాముఖ్యతను తెలుపుచు హుజూరె అన్వర్ ఇట్లనిరి. ముస్లిములు నిరాటంకంగా ఒక చోట సమావేశమై, శాంతియుత వాతావరణంలో ఇస్లాం ప్రచారము చేయుటకు మక్కాలో ఒక ప్రచార కేంద్రము స్థాపించాలని

ఆంహ|జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భావించిరి. ఇందుకు క్రొత్తగా ఇస్లాంలో చేరిన హ|జ్రత్ అర్ఖమ్ గారి గృహమును వారిష్టపడిరి. ఇది సఫా పర్వతమునకు సమీపములో యుండెను. అనంతరం ముస్లిములందరు ఇక్కడే సమావేశమై నమాజ్ సలుపేవారు. అందుకే ఈ గృహమునకు చరిత్రలో చాలా ఖ్యాతి గలదు. దారుల్ ఇస్లాం అను నామముతో కూడ ఇది పేరుగాంచినది.

మదీనాకు ప్రస్థానము చేసిన తర్వాత రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం హ|జ్రత్ అర్ఖమ్ రజియల్లాహు తఆలా అన్‌హును హ|జ్రత్ అబూతల్హా జైద్ బిన్ సహల్‌నకు సోదరులుగా చేసిరి. హ|జ్రత్ అర్ఖమ్ బదర్, ఉహద్‌తో పాటు ఇతర యుద్ధములన్నిటిలో పాల్గొనిరి. వీరు హిల్ఫుల్ ఫుజూల్ అను ఒప్పందములో కూడ భాగస్వాములై యుండిరి. వీరు 53వ హిజ్రి సంIIలో మృతి చెందిరి. అప్పుడు వారి వయసు 83 సంIIలు. తన అంత్యక్రియ ప్రార్థన అప్పుడు అఖీఖ్ ప్రాంతములో యున్న సాద్ బిన్ అబీ వఖ్ఖాస్ చదివించవలెనని హ|జ్రత్ అర్ఖమ్ కోరియుండిరి. కావున సాద్ బిన్ అబీ వఖ్ఖాస్ వచ్చిన తర్వాత హ|జ్రత్ అర్ఖమ్ అంత్యక్రియ ప్రార్థన చదివించిరి. జన్నతుల్ బఖీలో సమాధి చేయబడిరి. ఒక సారి హ|జ్రత్ అర్ఖమ్ నమాజ్ చదివే ఉద్దేశముతో బైతుల్ ముఖద్దస్ నకు వెళ్లేందుకు ఆంహ|జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో అనుమతి కోరిరి. నా ఈ (మదీనా) మస్‌జిద్ లోని ఒక్క నమాజ్ ఇతర వెయ్యి మస్‌జిదుల కంటే ఉత్తమమైనదని ఆంహ|జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనిరి. కావున వారు తమ ప్రయాణ ఉద్దేశమును వీడిరి.

మరో ప్రస్తావన హ|జ్రత్ బస్‌బస్ బిన్ అమ్ర్ గారిది. వీరు బనూ సాయిదహ్ బిన్ కాబ్ బిన్ ఖజ్రజ్ తెగకు చెందినవారు. బదర్ యుద్ధముతో పాటు ఉహద్ యుద్ధములో కూడ వీరు పాల్గొనిరి. ఆంహ|జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బస్‌బస్ మరియు అది బిన్ అదీ నామము గల ఇద్దరు అనుచరులను శత్రువుల కదలికలను తెలుసుకొనుటకు బదర్ వైపు పంపిరి. త్వరగా సమాచారము తీసుకొని తిరిగి రావలెనని వారు ఆదేశించిరి. హ|జ్రత్ బస్‌బస్ మరియు హ|జ్రత్ అదీ బిన్ జఘ్బా ఇద్దరు బదర్ ప్రాంతమునకు చేరుకోగా ఒక సైన్యము రాక గురించి ఇద్దరు మహిళలు మాట్లాడుకుండిరి. కావున వీరిద్దరు తిరిగి వచ్చేసి, ఇద్దరు మహిళలు ఒక సైన్యము రాక గురించి మాట్లాడుకుంటున్నారని ఆంహ|జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు తెలపిరి.

మరో ప్రస్తావన హ|జ్రత్ సాలబ బిన్ అమ్ర్ అన్సారి గారిది. వీరు బనూ నజ్జార్ తెగకు చెందినవారు. వీరి తల్లి పేరు కబ్ష. వీరు ప్రఖ్యాత కవి హ|జ్రత్ హస్సాన్ బిన్ సామిత్ సోదరి. హ|జ్రత్ సాలబ బదర్ యుద్ధముతో పాటు ఇతర యుద్ధములన్నిటిలో ఆంహ|జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. బనూ సల్మా విగ్రహములను ధ్వంసము చేసిన వారిలో వీరు కూడ పాల్గొనిరి. హ|జ్రత్ ఉస్మాన్ ఖిలాఫత్ కాలములో మదీనాలోనే వీరు మృతి చెందిరి.

మరో ప్రస్తావన హ|జ్రత్ సాలబ బిన్ ఘనమహ్ గారిది. వీరి తల్లి పేరు జుహైరహ్ బిన్తె ఖైన్. వీరు అన్సార్‌లోని బనూ సల్మా తెగకు చెందినవారు. అఖ్బ సానియలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం హస్తమున బైఅత్ చేసిన 70 అనుచరులలో హ|జ్రత్ సాలబ కూడ పాల్గొనిరి. వీరు బదర్, ఉహద్, ఖందక్ యుద్ధములలో పాల్గొనిరి.

మరో ప్రస్తావన హ|జ్రత్ జాబిర్ బిన్ ఖాలిద్ గారిది. వీరు అన్సార్‌లోని బనూ దీనార్ తెగకు చెందినవారు. హ|జ్రత్ జాబిర్ బిన్ ఖాలిద్ బదర్, ఉహద్ యుద్ధములలో పాల్గొనిరి.

మరో ప్రస్తావన హ|జ్రత్ హారిస్ బిన్ నూమాన్ బిన్ ఉమయ్యహ్ అన్సారి గారిది. వీరు అన్సార్‌లోని ఔస్ తెగకు చెందినవారు. వీరు బదర్, ఉహద్ యుద్ధములలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి.

మరో అనుచరులు హ్రజత్ హారిస్ బిన్ అనస్ అన్సారి యుండిరి. వీరి తల్లి పేరు హ్రజత్ ఉమ్మె షరీక్, తండ్రి అనస్ బిన్ రాఫి. వీరు ఔస్ తెగలోని బనూ అబ్దె అష్హల్ శాఖకు చెందినవారు. వీరు బదర్, ఉహద్ యుద్ధములలో పాల్గొనిరి. ఉహద్ యుద్ధములో వీరు అమరులైరి.

మరో అనుచరులు హ్రజత్ హారిస్ బిన్ జైద్ అన్సారి యుండిరి. హ్రజత్ హారిస్ ఖ్రజజ్ తెగలోని బనూ జైద్ బిన్ హారిస్ శాఖకు చెందినవారు. వీరు తమ సోదరుడు హ్రజత్ అబ్దుల్లాహ్‌తో కలిసి బదర్ యుద్ధములో పాల్గొనిరి. వీరికి అజాన్ పద్ధతి స్వప్నములో చూపబడెను. వీరు ఉహద్ యుద్ధములో పాల్గొనిరి.

మరో ప్రస్తావన హ్రజత్ హారిస్ బిన్ అస్మఅ గారిది. వీరు అన్సార్‌లోని బనూ నజ్జార్ శాఖకు చెందినవారు. బీరె మవూన రోజున అమరులైరి. ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం హారిస్-హ్రజత్ సుహైబ్ బిన్ సనాన్ మధ్య సోదరభావము ఏర్పాటు చేసిరి. హ్రజత్ హారిస్ బిన్ అస్మఅ బదర్ యుద్ధము కొరకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి బయలు దేరిరి. అర్రూహ్ ప్రాంతమునకు చేరిన తర్వాత ముందుకు ప్రయాణించుటకు వారి ఆరోగ్యము సహకరించలేదు. కావున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని తిరిగి మదీనాకు పంపిరి. కాని వారి ఉద్దేశము, ఉత్సాహమును చూచి ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని బదర్‌లో పాల్గొన్న అనుచరులలో చేర్చిరి. వారు ఉహద్ యుద్ధములో పాల్గొనిరి. ఆ రోజు అనుచరులు అటు ఇటు వ్యాపించినను హ్రజత్ హారిస్ బిన్ సాబిత్ నిలకడగా యుండిరి.

హ్రజత్ హారిస్ బిరె మవూన సంఘటనలో పాల్గొనిరి. ఈ సంఘటన జరిగినప్పుడు అనగా అనుచరులు అమరులైనప్పుడు హ్రజత్ హారిస్, అమ్ర్ బిన్ ఉమయ్యాహ్ ఒంటెలను మేపుటకు దూరము వెళ్లియుండిరి. వారు తిరిగి వచ్చినప్పుడు అక్కడ పక్షులు వాలుచున్నట్లు చూచిరి. కావున వారి సహచరులు అమరులైనారని అర్థము చేసుకొనిరి. హ్రజత్ అమ్ర్‌తో మీ అభిప్రాయమేమిటని హ్రజత్ హారిస్ అడిగిరి. నా దృష్టిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరి ఈ సంఘటన గురించి తెలుపవలెనని అమ్ర్ అనిరి. మున్జిర్‌ను హతమార్చిన ప్రదేశమును నేను వీడనని తెలిపి ముందుకు వెళ్లి యుద్ధము చేయుచు అమరులైరి.

హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ అబీబకర్ ఇట్లనిరి. శత్రువులు నిరాటంకంగా విసిరిన బర్ఛీల వలన హారిస్ అమరులైనారు. అవి వారి శరీరములో దిగిపోయినందున వారు అమరులైరి.

అల్లాహ్ తఆలా ఈ బద్రి అనుచరులందరి స్థాయి అంతస్థులను పెంచుగాక! (ఆమీన్)

☆☆☆

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,
..........................................................................
..........................................................................
..........................................................................